క్లుప్తంగా

వైద్యశాలలోనే కాన్పులు నిర్వహించాలి


కాన్పు అనంతరం బిడ్డను చూపిస్తున్న వైద్యుడు, సిబ్బంది

మర్రిపూడి: ప్రభుత్వ వైద్యశాలలో మాత్రమే కాన్పులు చేయించుకోవాలని మర్రిపూడి పీహెచ్‌సీ వైద్యాధికారి వీరబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో కూచిపూడి గ్రామానికి చెందిన బెల్లం రమణమ్మకు కాన్పు చేసినట్లు ఆయన తెలిపారు. రమణమ్మ పండంటి బిడ్డకు జన్మనిచ్చిందని, తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు చేయించుకుంటే సుఖప్రసవం జరుగుతుందన్నారు. ఎలాంటి భయాందోళనలు అవసరం లేదన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, వెంటనే వైద్యశాలకు రావాలన్నారు. వైద్యశాలలో నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

రావణ సేవ వాహనంపై కాశీవిశ్వేశ్వరస్వామి


రావణ సేవ వాహనంపై స్వామివారు

టంగుటూరు: మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో వేంచేసియున్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రావణ సేవ వాహనంపై అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అర్చకుడు మోహన రావు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

50 మందికి వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు సందీప్


హనుమంతునిపాడు: మండల పరిధి వాలిచర్లలో శుక్రవారం ఇంటింటి వైద్య పరీక్షల్లో భాగంగా 104 వాహనం ద్వారా 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాంప్‌లో బీపీ, షుగర్, జలుబు, దగ్గు, రక్త పరీక్షలు, గర్భిణులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై డాక్టర్ దార్ల సందీప్ సలహాలు అందించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ కేవి చెన్నయ్య, సూపర్‌వైజర్లు బాలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

173 పొగాకు బేళ్లు తిరస్కరణ


కనిగిరిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

కనిగిరిరూరల్: స్థానికి పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం జరిగిన వేలంలో 173 బేళ్లను తిరస్కరించారు. సీతారాంపురం క్లస్టర్ నుంచి మొత్తం 482 బేళ్లు రాగా వాటిలో 309 బేళ్లను బయ్యర్లు కొనుగోలు చేశారు. మిగతా 172 బేళ్లను తిరస్కరించినట్లు బోర్డు అధికారులు తెలిపారు. పొగాకు క్వింటా గరిష్ట ధర రూ.280 పలుకగా.. కనిష్ట ధర రూ.200 పలికినట్లు బోర్డు వేలం నిర్వాహణ అధికారి కోటేశ్వర రావు తెలిపారు. వేలంలో 9 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

హనుమజ్జయంతి పూజల్లో మున్సిపల్ చైర్మన్


ప్రత్యేక పూజల్లో చైర్మన్ గఫార్, దేవకి

కనిగిరిరూరల్: హనుమజ్జయంతి ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ శుక్రవారం పాల్గొన్నారు. పట్టణంలోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకుడు రామస్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి చైర్మన్ విశిష్ట పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు గఫార్‌ను, వాసవీ సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి మురళీ, పసుపులేటి అరుణోదర్, కమిటి నాయకులు గోనుగుంట్ల పవన్ కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.


మార్జిన్‌లో గుంతలతో ఉన్న రోడ్డు


రోడ్డు పనులు నిలిచిపోయిన ప్రాంతం

అన్నీ.. సగం సగం పనులే

- అసంపూర్తిగా 167–బీ జాతీయ రహదారి నిర్మాణం
- అర కిలోమీటరు మేర నిలిచిన రోడ్డు నిర్మాణ పనులు
- అటవీశాఖ అనుమతులు లేవంటున్న అధికారులు
- అసంపూర్తి రోడ్డుతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


రోడ్డు నిర్మాణం కోసం ఎనిమిది నెలల క్రితమే పూర్తయిన బ్రిడ్జి

సీఎస్‌పురం(పామూరు):

ప్రభుత్వం, అధికారులు సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్నారు. ఒక పని చేసేటప్పుడు అన్ని అనుమతులు ఉన్నాయా లేదా అని చూసుకొని మొదలు పెట్టాలి. కాని తీరా చివరికి వచ్చేసరికి అనుమతులు లేవంటూ కుంటిసాకులు చెప్తూ పనులు అర్ధాంతరంగా ఆపేస్తున్నారు. మండలంలో నిర్మిస్తున్న మైదుకూరు–సింగరాయకొండ 167–బీ జాతీయ రహదారి రోడ్డు నిర్మాణ పనులు దాదాపు అర కిలో మీటరు మేర దాదాపు గత ఎనిమిది నెలలుగా నిలిచిపోయి అసంపూర్తిగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సింగరాయకొండ నుంచి మైదుకూరుకు వెళ్లే జాతీయ రహదారి పనులు మండలంలోని పలుగ్రామాల పరిధిలో జరుగుతున్నాయి. కాగా అధిక శాతం పనులు పూర్తవుతున్నాయి. కానీ మండలంలోని డీజీపేట గ్రామానికి సమీపంలో గుంతలు ప్రాంతంలో దాదాపు అరకిలో మీటరుమేర రోడ్డు నిర్మాణం ఆగిపోయింది. ఈప్రాంతంలో 8 నెలల క్రితం బ్రిడ్జినిర్మాణ పనులు కూడా పూర్తిచేశారు. అక్కడ రోడ్డు నిర్మించేందుకు అవసరమైన మేర చెట్లు, రాతి గుట్టలు కూడా తొలగించి మార్జిన్లను కూడా సిద్ధం చేశారు. రహదారి వేయనున్న స్థలం హద్దులు తెలిపే విధంగా ఇరుపక్కల సిమెంటు దిమ్మెలు కూడా ఏర్పాటు చేయగా పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి.

వాహదారుల ఇబ్బందులు..

ఈనేపథ్యంలో అటవీశాఖ నుంచి అనుమతులు రాకపోవడంతో నేషనల్ హైవే అధికారులు ఇక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదు. అటు, ఇటు రోడ్డు నిర్మాణం పూర్తయిపోయి మధ్యలో అర కిలో మీటరు మేర రోడ్డు లేకపోవడం, ఉన్న రోడ్డు గుంతలమయంగా ఉండటంతో వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పనులు మొదలు పెట్టి అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

> **అటవీశాఖ అనుమతులు రావాల్సి ఉంది..**
> డీజీపేట సమీపంలోని గుంతల ప్రాంతంలో జాతీయ రహదారి నిర్మాణం చేపట్టేందుకు అటవీశాఖ నుంచి అనుమతులు రావాల్సి ఉంది. 2017 ప్రతిపాదనల ప్రకారం అటవీశాఖ అనుమతులు ఇవ్వాల్సి ఉండగా నిబంధనలు మారాయంటూ అనుమతులు ఆపారు. అటవీశాఖ అనుమతులు వేగవంతం చేసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.
> – సుమన్, ఏఈ, నేషనల్ హైవేరోడ్

జగనన్న పోరుబాటను విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

- ఈనెల 28న పొదిలి వేలం కేంద్రానికి రానున్న జగనన్న
- పార్టీ శ్రేణులు భారీగా పాల్గొనాలని దద్దాల పిలుపు

కనిగిరిరూరల్: పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జగనన్న పోరుబాట విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి, అనంతరం విలేకర్లతో మాట్లాడారు. కూటమి పాలనలో పొగాకు రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. గతేడాది పొగాకు క్వింటా ధర రూ .34 వేలనుంచి రూ .35 వేలకు కొనుగోలు చేస్తే.. నేడు క్వింటా ధర రూ.24 వేలు కూడ పలకడం లేదని మండిపడ్డారు. గతంలో పొగాకు రైతులు ఇబ్బంది పడకుండా గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ. 100 కోట్లు కేటాయించి మార్క్‌ఫెడ్ ద్వారా రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. ప్రతి పొగాకు రైతుకు ఎకరాకు రూ 50 వేల వరకు, బ్యారన్‌కు రూ. 3.5 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొందన్నారు.

నాయకులు, రైతులు స్వచ్ఛందంగా రావాలి..

పొగాకు రైతుల కోసం ఈనెల 28న పొదిలి వేలం కేంద్రం వద్ద జగనన్న చేపట్టిన పోరుబాట కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి రైతులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, మేకల శ్రీనివాసుల యాదవ్, ఎంపీపీ అత్యాల జఫన్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, వైస్ చైర్మన్లు పులి శాంతి, ఆర్ మాణిక్యరావు, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, ఎస్‌కే చాంద్ బాష, సిరుప గోవర్ధన్‌రెడ్డి, కటికల వెంకట రత్నం, జీ ఆదినారాయణరెడ్డి, తమ్మినేని సుజాతరెడ్డి, ఎస్‌కే జిలానిబాషా, డాక్టర్ ఎస్‌కే రసూల్, కాకర్ల వెంకటేశ్వర్లు, ఏ నాగమణి, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు రేగుల బాలయ్య చౌదరి, పరిమి వెంకట్రావ్ చౌదరి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, పొల్లా సుబ్రహ్మణ్యం, తాతపుడి సురేష్, ఎస్‌కే గయాజ్ బాషా, గాలి నాగేశ్వరరావు, చిట్యాల నాగార్జునరెడ్డి, సాంబిరెడ్డి, సాల్మన్ రాజు, బలసాని మోహన్, పాశం కొండయ్య, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, నాగూర్‌వలి, రహిమాన్, కరీంబాష, నాగమణి, నాగూర్‌బీ, భారతి, షకీలా, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్న కోసం సైనికుల్లా పనిచేద్దాం


మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్


పామూరులో పూజలు చేస్తున్న దద్దాల

- 2029లో జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం
- ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్న కూటమి సర్కార్
- దద్దాల నారాయణ యాదవ్ ధ్వజం

కనిగిరిరూరల్: మనమంతా జగనన్న సైనికులం.. సమష్టిగా పనిచేద్దాం. 2029లో జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం అని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని కొత్తూరులో అభయాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా గురువారం రాత్రి ఏర్పాటు చేసిన పాట కచేరి వేదికపై ఆయన మాట్లాడారు. కరోనా కష్ట కాలంలో కూడా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వందేనన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ప్రశ్నిస్తే.. అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఘాటుగా విమర్శించారు. హామీలు అమలు చేయకుండా వైఎస్సార్ సీపీ నాయకులపై, కార్యకర్తలపై, సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ దుర్మార్గపు పాలనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. 11 నెలల కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఈసడించుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు.

పార్టీకి కార్యకర్తలే బలం..

పార్టీలో జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, న్యాయం జరుగుతుందన్నారు. జగనన్న 2.0 పాలనలో కార్యకర్తలకే తొలి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభయాంజనేయస్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికి మంచి జరగాలన్నారు. అనంతరం స్థానిక పార్టీ నేతలు దద్దాలను ఘనంగా సన్మానించారు. తొలుత ఆలయంలో దద్దాల నారాయణ, పార్టీనేతలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, స్థానిక కౌన్సిలర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాతరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పులిశాంతి, సిరుప గోవర్ధన్ రెడ్డి, అచ్చాల శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, శ్రీహరిరెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, జీ ఆదినారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, పల్నాటి భాస్కర్‌రెడ్డి, జీ పెద్దిరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పోలక సిద్దారెడ్డి, నాగమణి, నాగూర్‌బీ, షకీల, భారతి, బాను, శ్రీకాంత్, మహేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగాభవానీ తిరునాళ్ల

సీఎస్‌పురం (పామూరు): మండల కేంద్రమైన సీఎస్ పురంలో గంగాభవానీ తిరునాళ్ల రెండు రోజులుగా ఘనంగా జరుగుతోంది. ఈసందర్భంగా శుక్రవారం రాత్రి తిరునాళ్ల పూజల్లో దద్దాల నారాయణయాదవ్, పలువురు నాయకుల చేత అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు దద్దాల, నాయకులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మేకల శ్రీనివాసులు, నన్నసాని గుంటయ్య, లాయర్ శ్రీను, మేకల బాలుయాదవ్, ఇండ్ల బాలయ్య, పులిమి ఆదినారాయణ, చల్లా రాఘవులు, బత్తుల దేవరాజు, నన్నసాని ధర్మ, మన్నేపల్లి పెద్దన్న, ఓకేరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, తమ్మినేని శివ రామిరెడ్డి, కే.శ్రీనివాస్, కే.పెద్దన్న, ఆలా రామ సుబ్బయ్య, అటేలయ్య, రాగసాని పుల్లయ్య, కేతనబోయిన రమణయ్య, కుప్పన తిరుపతయ్య, అన్నెబోయిన రమణయ్య, డి.శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు


సిబ్బంది, అర్జీదారులతో మాట్లాడుతున్న జేసీ

పామూరు: రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ త్వరలో రేషన్ కార్డులు మంజూరు చేస్తామని జేసీ రోణంకి గోపాల కృష్ణ అన్నారు. మండలంలోని నుచ్చుపొద గ్రామ సచివాలయాన్ని శుక్రవారం జేసీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా సచివాలయంలో జరుగుతున్న రేషన్ కార్డుల నమోదు ప్రక్రియ, ఆధార్ నమోదు ప్రక్రియ సేవలను పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తులపై పంచాయతీ కార్యదర్శులు షేక్.ఆదాంబీ, వేముల మనోజ్‌లతో చర్చించారు. అదేవిధంగా సచివాలయంలో అందుతున్న సేవల తీరుపై అర్జీదారులతో మాట్లాడి హాజరుపట్టీలను పరిశీలించారు. కార్యక్రమంలో కనిగిరి ఇన్‌చార్జ్ ఆర్డీఓ ఎం.వెంకట శివరామకృష్ణారెడ్డి, తహసీల్దార్ బీవీ రమణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎంపీడీఓ

పామూరు: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని తహసీల్దార్ బీవీ రమణారావు, ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్యలు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 నిర్వహణ సందర్భంగా స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో శుక్రవారం మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో యోగాపై ఉత్సాహం గలవారిని గుర్తించి వారికి యోగాలో మెళుకువలు నేర్పాలన్నారు. గ్రామస్థాయి నుంచి యోగాను అమలు చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. యోగాల్లో ప్రతిభ కనబరుస్తూ, ఉత్సాహం ఉన్న వారిని యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమాలకు పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ మాల్యాద్రి, ఏపీఎం జి.వి ద్యాసాగర్, వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పారదర్శకంగా భూముల రీసర్వే


రైతులతో మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

పామూరు: భూముల రీసర్వేలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని జేసీ రోణంకి గోపాలకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని బుక్కాపురం రెవెన్యూ పరిదిలో జరుగుతున్న భూములు రీసర్వేను శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ రైతుల సమక్షంలో ప్రతి సర్వేనంబర్ భూమిని రీసర్వే నిర్వహించి విస్తీర్ణం, హద్దులు ఏర్పరచాలన్నారు. హద్దుల్లో తేడాలు, విస్తీర్ణంలో తేడాలు, భూసంబందిత వివాదాలు పరిష్కరించడమే రీసర్వే ప్రధన ఉద్దేశమని రెవెన్యూ సిబ్బంది పాదర్శకంగా పొరపాట్లకు తావులేకుండా రీసర్వేచేసి వివరాలు రికార్డుల్లో నమోదుచేయాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రమైన పామూరు విరువూరు సర్వేనంబర్ 229/8 లో 0.42 సెంట్ల భూమి రోడ్డు నిర్మాణంలో కోల్పోయామని, పరిహారం రాలేదని బాధితులు కోర్టును ఆశ్రయించగా సదరు స్థలాన్ని క్షేత్రస్థాయిలో జేసీ పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్డీఓ ఎం.వెంకట శివరాకృష్ణారెడ్డి, తహసీల్దార్ బీవీ రమణ రావు, మండల సర్వేయర్ కే.స్నేహ పాల్గొన్నారు.

బీమాతో రైతులకు పలు ఉపయోగాలు


రైతులతో మాట్లాడుతున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: రైతులు నష్టపరిహార బీమాని సద్వినియోగం చేసుకోవాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వేలం కేంద్రంలో రైతులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2025–26 పంట కాలానికి బ్యార్నీ కాలిపోతే రూ. 1092 చెల్లిస్తే రూ. 5 లక్షలు బీమా, క్యూరింగ్ చేసేటప్పుడు కర్ర కాలిపోతే రూ. 213 చెల్లిస్తే రూ. 2 లక్షలు, రైతు ప్రమాద బీమాకు రూ. 255 చెల్లిస్తే రూ. 5 లక్షలు, మండెలు కాలిపోతే రూ. 1085 ప్రీమియం చెల్లిస్తే రూ. 2 లక్షలు బీమా వస్తుందని తెలిపారు. కావున పొగాకు రైతులు అందరూ వారి అభిప్రాయాన్ని వెంటనే బోర్డు అధికారులను సంప్రదించాలన్నారు. అలాగే పచ్చిరొట్ట విత్తనాలు కోసం రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని, ఎరువుల కోసం బోర్డులో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

పది పరీక్షకు 18 మంది గైర్హాజరు

సింగరాయకొండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు శుక్రవారం 18 మంది గైర్హాజరైనట్లు పరీక్షల నిర్వహణాధికారి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్ పరీక్షకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి 105 మంది విద్యార్థులు రావాల్సి ఉండగా 87 మంది హాజరైనట్లు ఆయన వివరించారు.

పొగాకు సరాసరి ధర రూ.255


కొండపిలో వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి


టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి శ్రీనివాసరావు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర కేజీ రూ 255.13 పలికిందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని చోడవరం ముప్పవరం గ్రామాలకు చెందిన రైతులు 838 బేళ్లను వేలానికి తీసుకొని వచ్చారు. 711 బేళ్లు కొనుగోలు అయ్యాయి. వ్యాపారుల వివిధ కారణాలతో 127 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ 280, కనిష్ఠ ధర కేజీ రూ 200. వేలంలో 20 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో 112 పొగాకు బేళ్లను వ్యాపారులు వివిధ కారణాలతో తిరస్కరించారు. టంగుటూరు, జరుగుమల్లి, వావిలేటిపాడు, సాదువారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 405 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 293 కొనుగోలు జరగగా, 112 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. గరిష్ఠ ధర రూ.280 పలకగా, కనిష్ఠ ధర రూ. 205 పలికింది. సరాసరి రూ. 237. 21 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 23 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

వైభవంగా దక్షిణామూర్తి, విష్ణుమూర్తి విగ్రహ ప్రతిష్ఠ


అలంకరణలో మేధా దక్షిణామూర్తి మూల విగ్రహం

పామూరు: మండలంలోని తిరగలదిన్నె గ్రామంలో గత ఐదు రోజులుగా జరుగున్న మేధా దక్షిణామూర్తి, విష్ణుమూర్తి, భక్త ఆంజనేయస్వామి, మహాగణపతి, సుబ్రమణ్యేశ్వరస్వామి వార్ల నూతన జీవధ్వజ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవం రుత్వికుల వేదమంత్రాల నడుమ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు రాయప్రోలు తులసీనాథ్, కురిమేటి నరేంద్రశర్మలు, గర్తపూజ, యంత్ర ప్రతిష్ఠ అనంతరం విగ్రహ ప్రతిష్ఠ, శిఖర కలశ ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాత్రికి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.